క్లుప్తంగా

అందుబాటులో శనగ విత్తనాలు

మునిపల్లి (అందోల్): పెద్దచల్మెడ వ్యవసాయ సహకార పరపతి కేంద్రంలో శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య గురువారం తెలిపారు. అవసరం ఉన్న రైతులు పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకుని రావాలన్నారు. 25 కేజీల బస్తా రూ.2.250 ధర ఉందన్నారు.

మాజీ చైర్‌పర్సన్‌కు పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హరీశ్‌రావు

జహీరాబాద్: మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లావణ్యను గురువారం మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. లావణ్య భర్త, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముత్యాల చందు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఈ సందర్భంగా హరీశ్‌రావు వారి ఇంటికి వెళ్లి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. పార్టీపరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు దేవిప్రసాద్, అశోక్‌శేరి, మచ్చేందర్, నామ రవికిరణ్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం

సంగారెడ్డి ఎడ్యుకేషన్: ఓపెన్ స్కూల్ 2024–25వ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్, పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంటర్మీడియట్ అభ్యాసకులకు ఉదయం ఉర్దూ పరీక్ష, మధ్యాహ్నం అరబిక్ పరీక్ష జరిగింది. పదవ తరగతి అభ్యాసకులకు ఉదయం తెలుగు పరీక్ష జరిగింది.

పీడీఎస్‌యూ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జహీరాబాద్ టౌన్: ఈ నెల 24న నిర్వహించనున్న పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ద ఉత్సవాల వాల్ పోస్టర్‌ను గురువారం సంఘం నాయకులు పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ స్థాపించి 50 సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా ఓయూలోని ఆడిటోరియంలో పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కర్, ఏలియా, ఆకాష్ బాలు, మనోహర్ పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

మునిపల్లి(అందోల్): నేడు (శుక్రవారం) ఉ.11 గంటలకు సంబంధిత అధికారుల వీడ్కోలు సమావేశం నిర్వహించనున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారులు లావణ్య, రహిమాన్, ఆంజనేయులు, స్నేహలు గురువారం ఒక ప్రకటనలతో పేర్కొన్నారు. ఇంతకుముందు వ్యవసాయాధికారిగా పని చేసిన శివకుమార్ పటాన్‌చెరుకు బదిలీపై వెళ్లడంతో బుదేరా రైతు వేదికలో సన్మానం చేసి, వీడ్కోలు పలకనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కావాలని కోరారు.

వైద్యశిబిరం విజయవంతం



వివరాలు తెలుసుకుంటున్న వైద్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకటాపూర్(ఆర్)లో గురువారం హైదరాబాద్ మల్లారెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆస్పత్రి డాక్టర్లు శివశంకర్, మధుమిత 114 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఓ హరికృష్ణ, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి



రేగోడ్(మెదక్): పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ అన్నారు. మండలంలోని మర్పల్లి గ్రామంలో ఆరేళ్ల క్రితం నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఉపయోగంలోకి తీసుకొచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీతారావమ్మ, ఎస్‌ఐ పోచయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు, గ్రామాధ్యక్షుడు అంజయ్య, నాయకులు భద్రారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్(జహీరాబాద్): బాలాత్రిపుర సుందరి రూపంలో అమ్మవారు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ దుర్గామాత ఆలయంలో..



సంగారెడ్డి టౌన్ : బాలాత్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు..



పటాన్‌చెరు టౌన్: బాలాత్రిపుర సుందరిదేవిగా రేణుక ఎల్లమ్మ అమ్మవారు ..

బాలాత్రిపురసుందరి దేవిగా అమ్మవారు

జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో గురువారం దేవీ నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. దుర్గమ్మ బాలాత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు. –సాక్షి నెట్‌వర్క్



పటాన్‌చెరు: రామచంద్రాపురం మల్లికార్జున నగర్‌లో..



నారాయణఖేడ్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు



సంగారెడ్డి: సదాశివపేట పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ..



జహీరాబాద్‌లో భవానీ మాత విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



మునిపల్లి(అందోల్): ఖమ్మంపల్లిలో



రాయికోడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



సంగారెడ్డి: సదాశివపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వర మందిరంలో ..



హత్నూర(సంగారెడ్డి): హత్నూరలో..

మహాసభను విజయవంతం చేయండి

సంగారెడ్డి టౌన్ : రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ ఈనెల 5న కామారెడ్డిలో నిర్వహిస్తున్న భారతీయ కిసాన్ సంఘ్ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇరిగిపల్లిలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం, రైతులకు ఇచ్చిన హామీలు చేయాలని డిమాండ్ చేశారు. సభకు జిల్లాలోని రైతులందరూ తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి మండల రైతులు, కిసాన్ సంఘ్ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



హోమం నిర్వహిస్తున్న మశ్చేందర్ దంపతులు

కల్హేర్(నారాయణఖేడ్): మండలం పరిధిలోని ఇందిరానగర్‌లోని రేణుక ఎల్లమ్మ, గురు దత్తత్రేయ మందిరంలో కాళికామాత, నవనాథ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అంతర్‌గాం గజేంద్ర ఆశ్రమం పీఠాధిపతి కరణగజేంద్ర మహరాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మశ్చేందర్ దంపతులు హోమం నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుకారాం, బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

చదువుతోనే గుర్తింపు

ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్

సదాశివపేట (సంగారెడ్డి): చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని పద్మనాభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎన్. గార్డెన్‌లో 'ధ్వని ద సౌండ్ ఆఫ్ ఎంజాయ్‌మెంట్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో గురువారం విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మను తయారు చేశారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ గుత్తా మాధవి మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల సంస్కృతికి బతుకమ్మ నిలువుటద్ద మన్నారు. రంగురంగుల పూలవలె ప్రజల జీతాలు రంగులమయం కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. కార్యక్రమంలో డైరక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, శ్రీకాంత్ షెట్కార్, స్వాతి రేణుక, అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

జోగిపేట(అందోల్): ఆపత్కాలంలో ముందుండి సేవలందించేది లయన్స్ క్లబ్ అని జోగిపేట మున్సిపల్ చైర్మన్, కమిషనర్ జి.మల్లయ్య, తిరుపతి అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ అనంతరెడ్డి మనమరాలు చిన్మయి పుట్టినరోజు, కుమారుడు కీర్తిశేషులు అరుణ్‌కుమార్ జ్ఞాపకార్థం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 76మంది కార్మికులకు కొత్త దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, మంచి పేరు తెచ్చుకుందన్నారు. దుస్తులు అందజేసినందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అన్నదానం చేశారు. లయన్స్‌క్లబ్ జిల్లా కార్యదర్శులు డాక్టర్ అనంతరెడ్డి ఎస్.



దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

జగన్ మోహన్‌రెడ్డి, ఎం. పద్మనాభరెడ్డి, రాంబాబు, అధ్యక్షుడు శ్రీకాంత్, కోశాధికారి సంతోష్, మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, సుధాకర్, సభ్యులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్, మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా డిజిటల్ కార్డుల సర్వే



సర్వే చేస్తున్న మున్సిపల్ సిబ్బంది కమిషనర్ ఉమ తదితరులు

సదాశివపేట(సంగారెడ్డి): కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఉమ, తహసీల్దార్ సరస్వతి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుటుంబ సమాచారమంతా ఒకేచోట క్రోడీకరించే ప్రక్రియను గురువారం పట్టణంలోని 26వ వార్డులో ప్రారంభించారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు రెండు టీంలుగా ఏర్పడి సర్వే చేశారు. అధికారులు ఇంటింటికి వెళ్లి కుటుంబంలోని మహిళ పేరుతో డిజిటల్ కార్డుకు అవసరమైన సమాచారాన్ని సేకరించారు. గురువారం ఒక్కరోజు 52 కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు కమిషనర్ ఉమ తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారమంతా ఒకే చోట ఉండటం వల్ల ఎలాంటి సమస్య ఉండదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శిగా రాజ్‌కుమార్

జహీరాబాద్ టౌన్: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా కార్యదర్శిగా మొగుడంపల్లి మండలం ఔరంగ్‌నగర్‌కు చెందిన రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. గురువారం సంగారెడ్డిలో జరిగిన మహాసభలో రాజ్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి ఇచ్చిన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ లావణ్య

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను గురువారం వ్యవసాయశాఖ అధికారిణి లావణ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దుకాణాల్లోని ఎరువుల నిల్వ, రేట్లు, అమ్మకపు రశీదు పుస్తకాలను పరిశీలించారు. అనుమతిలేని బ్రాండ్ల ఎరువులను విక్రయించరాదన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని, దుకాణాల ఎదుట ధర పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు. లేనిపక్షంలో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కంది(సంగారెడ్డి): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చిమ్నాపూర్‌లో చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై వినయ్ కుమార్ కథనం ప్రకారం చిమ్నాపూర్‌కు చెందిన ఏర్పుల నవీన్(36) కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి డ్యూటీ ముగించుకొని ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో కుక్కలు ఒక్కసారిగా అడ్డు రావడంతో బైక్‌పై నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రూ.20 వేల జరిమానా

కొండాపూర్(సంగారెడ్డి): అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న జేసీబీ, టిప్పర్‌కు గురువారం జరిమానా విధించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. బుధవారం మండలంలోని తేర్పోల్ గ్రామ శివారు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. దీంతో రెవెన్యూ అధికారులు జేసీబీ, టిప్పర్‌కు రూ. 20 వేల జరిమానా విధించారు.

పేదల పక్షాన పోరాడేది బీఆర్ఎస్

● మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు టౌన్: పేదల పక్షాన పోరాడే పార్టీ బీఆర్ఎస్ అని మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో న్యాల్కల్ ఫార్మాసిటీకి వ్యతిరేకంగా నిర్వహించే రచ్చబండకు వెళ్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాశమైలారం ఉపసర్పంచ్ మోటే కృష్ణ, మాజీ వార్డు మెంబర్ నవీన్ రెడ్డి, తలారి శంకర్, వీరేశ్‌గౌడ్, చందు ముదిరాజ్, ఇస్నాపూర్ మాజీ వార్డు మెంబర్ జనార్దన్‌రెడ్డి, నారాయణదాసు, గోపాల్, సునీల్‌రెడ్డి, ఎస్‌ఆర్‌కే యువసేన సభ్యులు పాల్గొన్నారు.



పార్టీ నేతల మాట్లాడుతున్న హరీశ్‌రావు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం పలువురు లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకం చెక్కులు అందజేశారు. గతంలో పార్టీలపరంగా చెక్కులు అందజేసి, కాంగ్రెస్ సానుభూతిపరుల చెక్కులను ఆపి, చించేసిన సంఘటనలు జరిగాయన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రాజు, నాయకులు అశోక్‌రెడ్డి, సిద్దారెడ్డి, రాధాకిషన్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

రుద్రనవచండీ యాగాన్ని జయప్రదం చేయండి

లలితా వైభవం ట్రస్టు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఖేడ్‌లో 6న నిర్వహించనున్న రుద్ర నవచండీ యాగం మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి కోరారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్, పట్టణ పురోహితులు మహన్ జ్యోషిలతో కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రముఖ సహస్రావధాని, పద్మశ్రీ పురస్కార గ్రహీత గరికపాటి నరసింహారావు, రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీమాదవానందస్వామి పాల్గొననున్నారు.

జహీరాబాద్‌లో రాశీఖన్నా సందడి



ఎస్‌వీ మెగా షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన నటి రాశీఖన్నా

● ఎస్‌వీ మెగా షాపింగ్ మాల్ ప్రారంభం

జహీరాబాద్: పట్టణంలో సినీనటి రాశీఖన్నా సందడి చేసింది. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద 65వ జాతీయ రహదారిపై అల్లాడి అండ్ జాజు కుటుంబ సభ్యులకు సంబంధించిన ఎస్‌వీ మెగా షాపింగ్ మాల్‌ను రాశీఖన్నా రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె షాపింగ్ మాల్‌లో పట్టు చీరలను ప్రదర్శించారు. అన్ని ఫ్లోర్‌లు తిరిగి దుస్తులను పరిశీలించారు. అనంతరం రాశీఖన్నా మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో మొట్ట మొదటిసారిగా పెద్ద మాల్‌ను ప్రారంభించడంతో ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కూడా ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి షాపింగ్ చేయాలని కోరారు. షాపింగ్‌మాల్ వద్దకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌ను నియంత్రించారు. కార్యక్రమంలో షాపింగ్ మాల్ యజమానులు అల్లాడి వీరేశం, నర్సింహులు, వంశీక్రిష్ణ, అనిల్‌జాజు, ఎంపీ సురేష్ శెట్కార్, మాజీ మంత్రి హరీశ్‌రావు, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.గిరిధర్‌రెడ్డి, ఎ.చంద్రశేఖర్, ఐడీసీ మాజీ చైర్మన్ తన్వీర్, బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహరాజ్ పాల్గొన్నారు.